RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 141 | జూన్ 20 శనివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 141 | JUN 20 Saturday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## నల్గొండలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

2

## దేశీయ మార్కెట్లో భారీగా తగ్గిన పసిడి, వెండి ధరలు

### పది గ్రాములపై రూ. 3 వేలకు పైగా పతనం

**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**
అంతర్జాతీయంగా చోటుచేసుకున్న సానుకూల పరిణామాల నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు సద్దుమణగడం, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు క్రమంగా అదుపులోకి రావడం వంటి కారణాలతో ఈ విలువైన లోహాలకు డిమాండ్ గణనీయంగా తగ్గింది. ఫలితంగా వీటి ధరల్లో భారీ పతనం నమోదైంది. హైదరాబాద్ మార్కెట్లో శుక్రవారం నాటి ట్రేడింగ్ పరిశీలిస్తే.. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ.1,49,270 వద్ద ముగిసింది. అంతకుముందు రోజుతో పోలిస్తే ఇది దాదాపు రూ.3,000కు పైగా క్షీణించడం విశేషం. పసిడి బాటలోనే వెండి కూడా భారీగా పతనమైంది. కేజీ



వెండి ధర ఒక్కరోజే రూ.8,600 మేర తగ్గి, ప్రస్తుతం రూ.2.37 లక్షల వద్ద

## మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### రక్షణ శాఖ భూముల బదిలీపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం



**హైదరాబాద్ జనసంఘర్షణ :**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మూసీ నది పునరుజ్జీవనం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనుల్లో ఒక కీలకమైన ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన 'గాంధీ సరోవర్ ప్రాజెక్ట్' పనులకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోని దాదాపు రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమిని ఉపయోగించుకునేందుకు కేంద్రం వర్కింగ్ పర్మిషన్ (పని అనుమతులు) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ నుండి ఈ రకమైన కీలక క్లియరెన్స్ లభించడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించి పూర్తి స్థాయిలో సహకరించినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు కేంద్ర రక్షణ శాఖ, ఇండియన్ ఆర్మీ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవన విజన్‌లో భాగంగా బాపూఘాట్ పరిసర ప్రాంతాలలో గాంధీ సరోవర్

➤ మిగతా 2వ పేజిలో..

## సర్కారు బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతాం

### 'యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్స్' పంపిణీలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జనసంఘర్షణ**
దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, అందుకే తెలంగాణలోని విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద కుటుంబాల పిల్లలు ఎలాంటి ఆత్మన్యూనతా భావానికి లోనుకాకుండా, పూర్తి ఆత్మగౌరవంతో చదువుకునేలా ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి 'యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల' పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. ఈ పథకం కింద గురుకుల పాఠశాలల విద్యార్థులకు 22 రకాల వస్తువులతో కూడిన కిట్లను, వసతి గృహాల (హాస్టల్) విద్యార్థులకు 10 వస్తువులను, అలాగే సాధారణ పాఠశాలల పిల్లలకు 7 అవసరమైన వస్తువులను అందజేశారు. విద్యా రంగానికి తాము ఇస్తున్న ప్రాధాన్యత దృష్ట్యానే విద్యాశాఖ బాధ్యతలను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కేవలం పాలనా సౌలభ్యం కోసమో, భాషా ప్రాతిపదికనో ఏర్పడిన రాష్ట్రం కాదని, ఇది 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలు మరియు ఎంతో మంది విద్యార్థుల




ఆత్మబలిదానాల ఫలితంగా సిద్ధించిందని గుర్తుచేశారు. గత పాలకులు విద్యా రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసి విధ్వంసం చేశారని, ఆ అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. ఆ పరిస్థితిని మార్చేందుకు సరికొత్త 'తెలంగాణ ఎడ్యుకేషన్

➤ మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్‌లో జనసేన నూతన కార్యాలయం ప్రారంభం

### తెలంగాణపై దృష్టి సారించిన పవన్ కళ్యాణ్

**హైదరాబాద్ జనసంఘర్షణ :**
తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంపై జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆ తర్వాత ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణలో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం

### వచ్చే నెల నుండి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూముల రీసర్వే

**హైదరాబాద్ జనసంఘర్షణ :**
భూసంబంధిత సమస్యలు, వివాదాలు లేని సరికొత్త తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శు క్రవారం నాడు రెవెన్యూ ఉన్నతాధికారులతో



➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో భూవివాదాలకు

# శాశ్వత పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి...** నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలలో తొలి విడత కింద హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 2,240 గ్రామాలను ఎంపిక చేసి ఈ రీసర్వే ప్రక్రియను చేపట్టనున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి అనేది రైతుకు కేవలం ఒక ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని పేర్కొన్న మంత్రి.. ప్రతి అంగుళం భూమికి ఖచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం ద్వారా రైతులకు పూర్తి భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. తెలంగాణ భూపరిపాలన రంగంలో ఈ రీసర్వే ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో నిజాం కాలం నాటి (1936) భూ రికార్డులే ప్రామాణికంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, పట్టణీకరణ విస్తరణ మరియు పరిపాలనా సరిహద్దుల మార్పుల వల్ల అసలు హద్దులపై స్పష్టత కరువై వివాదాలు పెరుగుతున్నాయని మంత్రి గుర్తుచేశారు. ఈ సమస్యల నివారణకే ఆధునిక సాంకేతికతతో సమగ్ర సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో నక్షాలు (మ్యాప్‌లు) లేని 378 గ్రామాలను గుర్తించగా, వాటిలో ఇప్పటికే 5 గ్రామాలలో రీసర్వే పూర్తి చేసి విలక్షణ నంబర్లను కేటాయించామని, మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ సాయంతో పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. పాతకాలపు గొలుసులు, కర్రలు, టేపుల వంటి కొలత పద్ధతులకు స్వస్తి పలికి.. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయంగా సర్వే నిర్వహించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే 411 రోవర్లను సమకూర్చగా, త్వరలోనే మరో 400 రోవర్లను కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ రీసర్వే పూర్తయిన తర్వాత ఆధార్ తరహాలోనే ప్రతి భూకమతానికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (భూదార్) కేటాయించి, రైతులకు 'భూదార్ కార్డులు' జారీ చేస్తామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్ ద్వారా సేకరించే ఖచ్చితమైన సమాచారాన్ని సాఫ్ట్‌వేర్‌లో భద్రపరిచి 'భూ భారతి' పోర్టల్‌లో నమోదు చేయనున్నారు. 1948 నాటికి తెలంగాణ ప్రాంతంలో సుమారు 40 లక్షలుగా ఉన్న సర్వే నంబర్లు, ప్రస్తుతం 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని, వీటన్నింటికీ దశలవారీగా ఈ గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సిద్ధం చేశామని, భూ విస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి నలుగురు నుండి ఆరుగురు సర్వేయర్లను కేటాయించామని వివరించారు. భూ భారతి చట్టం ప్రకారం సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసినందున, ఈ రీసర్వే పూర్తి కావడం వల్ల భవిష్యత్తులో భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా మారుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో 20 చోట్ల అత్యాధునిక ధాన్య సైలోల ఏర్పాటు; పాత కొనుగోలు విధానమే కొనసాగుతుందన్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్:** తెలంగాణలో ధాన్య నిల్వ సామర్థ్యాన్ని మరింత శాస్త్రీయంగా, అత్యాధునికంగా ఆధునీకరించేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రధానంగా వరి పండించే జిల్లాల్లోని 20 ముఖ్య ప్రాంతాల్లో అత్యాధునిక సైలోలను (ధాన్య నిల్వ కేంద్రాలు) నిర్మించే అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందన్నారు. శుక్రవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ధాన్య నిల్వ, లాజిస్టిక్స్ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులు, నిపుణులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏటా వరి దిగుబడులు, ప్రభుత్వ కొనుగోళ్లు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ వసతులను విస్తరించడం అత్యవసరంగా మారిందన్నారు. ఇందులో భాగంగా తొలి దశలో 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసేందుకు వీలున్న అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. అయితే, ఈ సరికొత్త సైలోల ఏర్పాటు వల్ల ప్రస్తుత కొనుగోలు వ్యవస్థకు ఎలాంటి ముప్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఇవి ప్రస్తుత విధానాలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అదనపు బలాన్ని ఇచ్చే అనుబంధ మౌలిక వసతులు మాత్రమేనని వివరించారు. రాష్ట్రంలో రైతుల నుంచి పంటను సేకరించడంలో ఐకేపీ కేంద్రాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు (రాఎ+), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (గ్రాూజూ) పోషిస్తున్న కీలక పాత్ర భవిష్యత్తులోనూ యథాతథంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత వికేంద్రీకృత కొనుగోలు విధానాన్ని సాగిస్తూనే, ఆధునిక సాంకేతికతను జోడిస్తామన్నారు. పంట కోతల తర్వాత నిల్వ పద్ధతుల్లో జరిగే నష్టాలను అరికట్టడం, గింజ నాణ్యతను కాపాడటం, రవాణాను వేగవంతం చేసి సప్లై చైన్‌ను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

## హైదరాబాద్‌లో జనసేన నూతన కార్యాలయం ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..** కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించి, రాష్ట్ర స్థాయి నాయకులతో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని అందుకొని కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన, ఇప్పుడు తెలంగాణలోనూ తన ఉనికిని బలంగా చాటుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన ఒంటరిగానైనా బరిలోకి దిగుతుందని పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని శ్రేణులను సమాయత్తం చేసేందుకే ఈ అత్యాధునిక నూతన కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఉత్సాహపరిచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేనకు ఒక కార్యాలయం ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా పార్టీ విస్తరణ, సంస్థాగత నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఈ కొత్త ఆఫీస్ వేదిక కానుంది. పార్టీలో చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం నుంచే రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలను పర్యవేక్షించనున్నారు. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' సభలో తెలంగాణ రాజకీయాలపై మాట్లాడటం, అలాగే హనుమకొండకు చెందిన తన అభిమాని నిరంజన్‌ను వ్యక్తిగతంగా కలవడం వంటి పరిణామాలు జనసైనికుల్లో కొత్త జోష్ నింపాయి. ఏపీ విజయోత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా మార్చాలని భావిస్తున్న పవన్ కళ్యాణ్, ఈ నూతన కార్యాలయం ద్వారా ఎలాంటి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయబోతున్నారనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

### నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం; రెండు కార్లు ఢీకొని ముగ్గురి దుర్మరణం

**నల్లగొండ:** జిల్లాలోని పెద్దవూర మండలం రామన్నగూడెం సమీపంలో శుక్రవారం ఒక విషాదకరమైన రహదారి ప్రమాదం చోటుచేసుకుంది. రెండు కార్లు ఎదురెదురుగా అత్యంత వేగంగా ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద తీవ్రతకు కార్లు దెబ్బతినగా, మరో ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వారిలో తండ్రీకొడుకులు ఉండటం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, క్షతగాత్రులను తక్షణ చికిత్స కోసం నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల ప్రాథమిక విచారణలో మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం కాకర్లపాలెం గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు కాకర్ల థామస్ (51), ప్రకాష్ రావు (35)గా గుర్తించారు. అలాగే మరణించిన మూడో వ్యక్తిని వరంగల్‌లో ఎస్-ఎల్‌బీసీ సైట్ ఇంజినీర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సాయికుమార్ (20)గా పోలీసులు నిర్ధారించారు. ఒకే ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో బాధితుల గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘోర ప్రమాదంపై పోలీసులు అధికారికంగా కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి దర్యాప్తు ప్రారంభించారు.

### ఎల్బీ స్టేడియంలో 'యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్స్' పంపిణీ; రూ.50.73 కోట్ల క్రీడా ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

**హైదరాబాద్:** భాగ్యనగరంలోని ఎల్బీ స్టేడియం వేదికగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత వైభవంగా 'యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్స్' పంపిణీ మరియు డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ చారిత్రాత్మక వేడుకకు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాల నుంచి దాదాపు 15 వేల మంది విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యార్థులంతా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కిట్లలో.. గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ పిల్లలకు 10 రకాలు, అలాగే డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రిని నేరుగా అందజేశారు. ఈ వేదిక నుంచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా క్రీడా రంగాన్ని పటిష్టం చేసేందుకు రూ.50.73 కోట్ల విలువైన క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం కోసమే రూ.36.65 కోట్లు కేటాయించి భూమిపూజ చేశారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో రూ.10 కోట్లతో మినీ స్టేడియం, సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునికీకరణకు రూ.10 కోట్లతో సీఎం కొబ్బరికాయ కొట్టారు. వీటితో పాటు నారాయణపేట్ జిల్లా నర్వలో రూ.4 కోట్లతో మినీ స్టేడియం, వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో

## మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..** ప్రాజెక్టుకు అనుమతులు రావడం ఒక మైలురాయి అని కొనియాడారు. ఈ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా, పర్యావరణ పరిరక్షణతో కూడిన అద్భుతమైన సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా మరియు గొప్ప ప్రజా ఆస్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భాగ్యనగరానికి సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు ఇకపై మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి.

## సర్కారు బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి..** పాలసీ'ని తీసుకొచ్చి విద్యాశాఖను పునర్నిర్మిస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం బడ్జెట్‌లో ఏకంగా 8.5 శాతం నిధులను కేటాయించామని, వెనుకబడిన తరగతుల విద్యార్థుల చదువుల కోసం రూ.26,600 కోట్లను వెచ్చిస్తున్నామని, దీనిని ఒక ఖర్చుగా కాకుండా భావితరాల ప్రగతి కోసం పెడుతున్న పెట్టుబడిగా తాము భావిస్తున్నామని చెప్పారు. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో 'నో అడ్మిషన్' (సీట్లు నిండాయి) బోర్డు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు చేరడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అలాగే, ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చినట్లే, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలను కూడా ఒకటో తేదీనే చెల్లిస్తున్నామని, గత ప్రభుత్వాల కంటే ఈ ఛార్జీలను తాము గణనీయంగా పెంచామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### హామీలను గాలికొదిలేసి కాంగ్రెస్ అరాచక పాలన సాగిస్తోంది; మల్కాజిగిరి సభలో కేటీఆర్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్:** అసత్య ప్రచారాలు, మోసపూరిత వాగ్దానాలతో అధికార పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల వేళ ప్రజలకిచ్చిన గ్యారంటీలను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ధ్వజమెత్తారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ.. ఈ పాలన ఒక మాఫియాను తలపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు ఇచ్చిన హామీల అమలు ఊసే లేదని, దీనిపై నిలదీస్తే ముఖ్యమంత్రి అడ్డగోలు సమాధానాలు ఇస్తూ వింత మాటలతో కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పరిపాలనను గాలికొదిలేసి కేవలం కేసీఆర్‌ను దూషించడమే లక్ష్యంగా సీఎం వ్యవహార శైలి సాగుతోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయిన అభివృద్ధి పనులకు రిబ్బన్లు కట్ చేసేందుకు ముఖ్యమంత్రి ఎప్పుడూ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర ప్రగతి పూర్తిగా శూన్యమైందని, కేవలం అప్పుల భారం మాత్రమే పెరిగిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది నెలల కాలంలోనే ప్రభుత్వం దాదాపు రూ.4 లక్షల కోట్ల మేర అప్పులు తెచ్చిందని పేర్కొన్నారు. భాగ్యనగరంలో నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వని ఈ ప్రభుత్వం, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ శ్రేణులను దండుపాళ్యం ముఠాతో పోల్చిన ఆయన, రేవంత్ రెడ్డి ఈ మాఫియా ముఠాకు నాయకుడిగా వ్యవహరిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో అన్నదాతల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన గోనె సంచులు కూడా సమకూర్చలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రైతులకు అందాల్సిన 'రైతుబంధు' నిధులను నిలిపివేసి, ఆ సొమ్మునంతా ఢిల్లీకి తరలిస్తున్నారని ఆరోపించారు. ఐకేపీ కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలపైనే రైతులు బలవన్మరణాలకు పాల్పడేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ మార్కు పాలనలో ప్రజలకు మంచి, చెడుల తేడా పూర్తిగా అర్థమైందని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి ప్రజలు గానీ, బీఆర్ఎస్ కార్యకర్తలు గానీ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఎంపీ రఘునందన్ రావు అవగాహన కార్యక్రమం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే కార్యక్రమాల్లో భాగంగా నర్సాపూర్ సమీపంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. మారుతున్న కాల పరిస్థితుల్లో ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,రసాయనాల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పూర్వకాలంలో ప్రకృతి ఆధారిత వ్యవసాయం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా జీవించేవారని, ప్రస్తుతం ప్రకృతి విధ్వంసం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. పంచభూతాలు మన జీవనానికి ఆధారం అని, వాటికి హాని కలిగిస్తే దాని ప్రభావం మానవ జీవనంపై కూడా పడుతుందని అన్నారు. రైతులు తమ ఇళ్ల వద్ద ఆవులు, గేదెలు, కోళ్లు పెంచుకోవడం ద్వారా ప్రకృతి వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ, నర్సాపూర్



మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బుక్క యాదవ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, అక్కన్నపేట గ్రామ సర్పంచ్ యాదగిరి, లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, దంతపల్లి సర్పంచ్ బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజీ)-2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)
జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్‌లో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 01 పరీక్షా కేంద్రాలలో మొత్తం 481మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.



అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి. ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు.ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో, పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే.

**పాటించాల్సిన సూచనలు:**
అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి.పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.

**నిషేధిత వస్తువులు**
స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు. ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం, బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు,షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు. పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా



పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.నీట్ (యూజీ)-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష కోసం పోలీస్ శాఖ నుండి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్ సంబంధిత రెవిన్యూ, పోలీస్, వైద్య, తపాలా, విద్యుత్, ఆర్టీసీ, రవాణా, ఎడ్యుకేషన్ పాల్గొన్నారు.

# విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)
విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం బడావత్ రాఘవేందర్, హవేళీఘనపూర్ మండలం పోచంరాల్ తండాకు చెందిన విద్యార్థి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరుగుపల్లిలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, బీసీ హాస్టల్‌లో నివసిస్తూ విద్యను అభ్యసించాడు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినందుకు, జిల్లా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ కాలేజెస్ (బి ఏ సి) పథకం ద్వారా హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో ఉచిత సీటు పొందాడు. ప్రభుత్వ సహకారంతో ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తి చేశాడు. తెలంగాణ ఈఏపీసెట్ పరీక్షలో సుమారు 2000 లోపు ర్యాంకు సాధించాడు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించి, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో కూడా మంచి ప్రతిభ కనబరిచాడు. ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ వారణాసి (బి హెచ్ యు) లో కంప్యూటింగ్ అండ్ మ్యాథమెటిక్స్ బ్రాంచ్‌లో ప్రవేశం పొందాడు. ఈ సందర్భంగా విద్యార్థి నేడు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశాడు. కలెక్టర్ మారుమూల గ్రామం నుంచి ఐఐటీ వారణాసి వరకు అతని విద్యా ప్రస్థానాన్ని అభినందిస్తూ, ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం తరఫున అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని, విద్య ఒక మనిషిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని




విద్యార్థికి సూచించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు ఏఎస్ఓ నవీన్, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మురళీమోహన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి ప్రధానోపాధ్యాయులు రమేష్, రాఘవేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చివరి దశ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- **బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు,**
- **అప్పుల ఊబిలో లబ్ధిదారులు ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 19(జనసంఘర్షణ ):
ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఆశలు ప్రభుత్వ నిర్లక్ష్యంతో అడుగంటుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చివరి దశకు చేరుకున్నా, బిల్లుల విడుదలలో జాప్యం కారణంగా వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చివరి దశ నిర్మాణం కోసం బయట అప్పులు తీసుకొని నిర్మాణం పూర్తి చేసుకున్నారు. నిర్మాణం పూర్తయ్యి 4 నెలలు గడుస్తున్నప్పటికీ చివరి విడత బిల్లు పడకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర అప్పుల్లో కురుకుపోతూనారు, ఇల్లు వచ్చిన సంతోషం దేవుడెరుగు ఈ అప్పులు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురియవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చర్ల మండలంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల చివరి దశ బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ చర్ల మండల కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.




# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

- **ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని పీడీఎస్‌యూ డిమాండ్**

నిజామాబాద్. జూన్ 19. ( జన సంఘర్షణ )
నిజామాబాద్, జూన్ 19: జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను వివిధ రూపాల్లో దోపిడీ చేస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్‌కు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు, టైలు, బెల్టులు విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. అడ్మిషన్ ఫీజులు, ల్యాబ్ ఫీజులు, రోబోటిక్స్, గేమ్స్ తదితర పేర్లతో విద్యార్థుల నుంచి భారీ మొత్తాలను వసూలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ నుంచి పదో తరగతి వరకు రూ.10 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర అధ్యక్షుడు సిర్రం పవన్‌కుమార్‌తో పాటు నాయకులు మనోజ్, శ్రీకర్, భవాని, అరవింద్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు, పట్టణ అధ్యక్షుడు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ యూత్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరడం జరిగింది.



# ఆదివాసీ హక్కుల చట్టలు సభను జయప్రదం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 19(జనసంఘర్షణ):
చర్ల మండలం, సుబ్బంపేట సర్పంచ్ గ్రామ పెద్దలు. తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వాసం ముసలయ్య
చర్ల మండలం సుబ్బంపేట గ్రామ పంచాయతీ సుబ్బంపేట గ్రామ సర్పంచ్, పెద్దలతో తుడుదెబ్బ రాష్ట్ర నాయకులు వాసం ముసలయ్య మాట్లాడుతూ.. జూన్ 21 ఆదివారం జరిగే ఆదివాసీ హక్కులు చట్టలు అవగాహన సభను జయప్రదం చేయాలనీ, అలాగే ఏజెన్సీ మండలం ఏటూరునాగారం నగరం నడి బొడ్డున ఆదివాసీ మహిళలకు జరిగిన అక్రమ అరెస్ట్ గురించి, 5 వ షెడ్యూల్ ఏరియా లో ఆదివాసీ మనుగడకు గిరిజనేతరులు చేస్తున్న దాడులను వివరించారు అలాగే ఏజెన్సీ లో గిరిజనేతరులకు ఎటువంటి హక్కు లేకున్నా ప్రభుత్వ భూముల సైతం స్వదిన పరుచుకుంటున్నారు. ఇటువంటి విషయాలు ఆదివాసీ జాతికి తెలియపోవడం మూలంగానే మన ఆదివాసీ జాతి వెనకపడుతుందని భవిష్యత్‌లో ఇలాంటి ఇబ్బంది రాకుండ ఉండాలంటే ప్రతి ఒక్క గూడెం ప్రతి ఒక్క ఇంట్లో నుంచి ఒక ఉద్యమకారుడు పుట్టాలి అని అల జరగాలంటే తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, బాటలో నడవాలి అదేవిధంగా ఈ యొక్క అవగాహన సదాస్సు ముఖ్య అతిది డాక్టర్ మైపతి. అరుణ్ కుమార్ నాయకత్వంలో జరిగే జూన్ 21 ఆదివారం జరిగే ఆదివాసీ హక్కులు చట్టలు సభను జయప్రదం చేయాలని మన జాతి మన హక్కులు జై ఆదివాసీ జై జై ఆదివాసీ అన్నారు, ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ కాక సత్యనారాయణ, ఆదివాసీ సీనియర్ నాయకులు కుర్సం రాంబాబు, గ్రామ పెద్ద మనుషులు లక్ష్మయ్య, ఆదివాసీ యువ నాయకులు పూనెం. వరప్రసాద్, శ్యామల తరుణ్, ఇర్ప అరుణ్, ఇర్ప తేజ్, ఇర్ప సాయి తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ అయ్యప్ప ఆలయ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

- **గోపుర శిఖరానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 19 (జన సంఘర్షణ)
మెదక్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ మహోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ గోపుర శిఖరానికి అభిషేకం నిర్వహించి, అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లా శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు ఎస్పీ తెలిపారు. రజతోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎస్పీకి స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హాల్ టికెట్, ఐడీ ప్రూఫ్ తప్పనిసరి

- పెన్నును కూడా పరీక్ష కేంద్రంలోనే అందజేస్తారు.
- పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్-163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు.
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.
- ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**

మెదక్ జిల్లాలో ఈ నెల 21న నిర్వహించనున్న నీట్ (యు జి)-2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం పరిసరాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్)-2023లోని సెక్షన్-163 అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తెలిపారు. పరీక్ష రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రం పరిసరాల్లో ప్రత్యేక ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా నిలవడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, మైకులు, డీజేలు వంటి ధ్వని విస్తరణ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తెలిపారు.




అందువల్ల విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు (ఐడీ ప్రూఫ్) మాత్రమే వెంట తీసుకురావాలని,పరీక్షకు అవసరమైన పెన్నును కూడా పరీక్ష కేంద్రంలోనే అందజేస్తారని తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ వాచీలు, కాలిక్యులేటర్లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాల్లోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ కేంద్రాలు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు ప్రత్యేక పెట్రోలింగ్, నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు ప్రజలు, తల్లిదండ్రులు, సంఘాల ప్రతినిధులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బంగారు భవిష్యత్తుకు చదువే బంగారు బాట

- ప్రతి చిన్నారి బడిబాట పట్టాలి.
- విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**




చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత స్థానం లభిస్తాయని మెదక్ ఎంఈఓ శంకర్ అన్నారు. మెదక్ పట్టణంలోని ఫతేనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విద్యా వేడుకగా మారింది. చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ..విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలనిపిలుపునిచ్చారు.అక్షరాభ్యాసంతో ప్రారంభమయ్యే విద్యా ప్రయాణం ఉన్నత శిఖరాలకు చేర్చగలదని ఆయన అన్నారు. చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ,విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని చెప్పారు.సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలతో చిన్నారులు తమ ప్రతిభనుచాటుకున్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజమణి,గౌస్ ఖురేషీ, ప్రధానోపాధ్యాయుడు దేవాజీ దేవాజీ అశోక్, ఉపాధ్యాయులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్లు 17,18,31 నిబంధనల ప్రకారం అమలు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**



ప్రజా ప్రాతినిధ్య చట్టం,1950 లోని సెక్షన్లు 17,18, 31 ప్రకారం క్రింది నిబంధనలు అమలులో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలియజేశారు. సెక్షన్ -17 ఏ వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలలో ఓటరు జాబితాలలో నమోదు కావడానికి అర్హుడు కాడు. సెక్షన్ 18: ఏ వ్యక్తి ఒకే నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు నమోదు కావడానికి అర్హుడు కాడు. సెక్షన్ - 31ఏవ్యక్తి, ఓటరు జాబితా తయారీ, సవరణ లేదా దిద్దుబాటుకు సంబంధించి, లేదా ఓటరు జాబితాలో ఏదైనా పేరును చేర్చడం లేదా తొలగించడం సంబంధించి, తాను ఇచ్చిన సమాచారం అసత్యమని తెలిసినా, లేదా అసత్యమని నమ్మినా, లేదా నిజమని నమ్మని ఏదైనా తప్పుడు ప్రకటన లేదా లిఖితపూర్వక ధృవీకరణ సమర్పించినట్లయితే, అతనికి ఒక సంవత్సరం వరకు కారాగార శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడవచ్చునని తెలియజేయడం జరిగింది. జిల్లాలోని ఓటర్లు జూన్ 25 నుండి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్.(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో పాల్గొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకునేందుకు బూత్ లెవల్ అధికారులు ఇచ్చే ఫారంను పూరించి ఇవ్వాల్సిందిగా కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని సెక్షన్ 17, 18 మరియు 31 అమలులో ఉన్నందున ఓటర్లు తప్పులు చేయకుండా జాగ్రత్తగా వివరాలు ఇవ్వాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో
- కేక్ కట్ చేసి జేజేలు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**




మెదక్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మెదక్ శాసన సభ్యుడు మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మెదక్ కాన్సెన్సీలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు రాహుల్ గాంధీ ఫ్లెక్సీ వద్ద కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నినాదంతో వేసిన బ్యానర్ ముందు కార్యక్రమం జరిగింది. రాహుల్ గాంధీ ఆలోచనలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న పోరాటాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ యువతకు ఆదర్శం ఆయన విజన్‌ను మనం గ్రౌండ్ లెవల్‌లో రియాలిటీగా మారుద్దాం. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత బస్ ప్రయాణం అన్నీ రాహుల్ స్ఫూర్తితోనే అమలవుతున్నాయి. రాహుల్‌కి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నా" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి జేజేలు పలికారు. అనంతరం అందరికీ లడ్డూలు పంపిణీ చేశారు.

## జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా న్యాయస్థానంలో పరిధిలో ఈనెల 20 తేదీన ఉదయం 10 గంటలకు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయశాఖ చైర్పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజీ పడదగిన కేసులన్నీ రాజకుదురుకొని సంతోషంగా ఉండాలన్నారు. ప్రతి మనిషిలో క్షేమ గుణం కలిగి ఉండాలన్నారు. రాజకుదురుచుకుంటే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. క్షణికావేశంలో పెట్టుకున్న కేసులన్నీరాజకుదురుచుకుంటే ఇది వర్గాలు సంతోషంగా స్నేహపూర్వకంగా ఉండొచ్చు అన్నారు. భార్యాభర్తలు తగాదాలను పడితే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి రాజకీయం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. మెదక్ జిల్లాలో నేటి వరకు సుమారు 3వేల కేసులు రాజీ కుదిర్చినట్లూ తెలిపారు. రేపు మెగా జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఫస్ట్ ఎడిషనల్ కోర్టు జడ్జ్ సుబవల్లి జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిలుక స్వామి

- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుక స్వామి (ఆర్.ఎం.పి డాక్టర్)కి 3రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాస్పిటల్‌కి వెళ్లి చిలుక స్వామి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధైర్యంగా ఉండమని చెబుతూ కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందజేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, చిట్కుల్ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జూదంపై పోలీసుల దాడి

- ఎనిమిది మంది అరెస్టు. రూ.10,587 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం.
- మెదక్ జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా తూప్రాన్‌లోని గీతా స్కూల్ వెంచర్ సమీపంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.10,587 నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో మల్లబోయిన గణేష్, ఇటుక్యాల రేవంత్ రెడ్డి, మస్కూరి రాజు,కుమ్మరి మొగిలి, చిరుమాని పరమేశ్, పైనం సాయి కుమార్, మంతూరి రాజశేఖర్, వెంచర్ల రాజు ఉన్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, మాట్లాడుతూ జిల్లాలో జూదం, క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జూదం వ్యక్తులు,కుటుంబాలతో పాటు సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎస్పీ పేర్కొన్నారు. తమ పరిసరాల్లో జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా, గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో జిల్లాలో నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

## నేడు మండల వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాలో తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది

- విద్యుత్ శాఖ ఏడీఈ ఆదయ్య, ఏ ఈ తిరుపతిరెడ్డిలు తెలిపారు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)**

20-06-2026 (శనివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 132 కె.వి రామాయంపేట సబ్-స్టేషన్ మెయింటెనెన్స్ పనుల కోసం షట్‌డౌన్ చేయబడుతుంది. ఈ షట్‌డౌన్ కారణంగా అన్ని సబ్-స్టేషన్ల(లక్ష్మాపూర్, కాట్రియాల్, ఝాన్సీలింగాపూర్, కోనాపూర్, రామాయంపేట) పరిధిలోని అన్ని గ్రామాలకు మెయింటెనెన్స్ పనుల కోసం విద్యుత్ సరఫరా కూడా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది. పట్టణ మరియు గ్రామ ప్రజలు తమకు సహకరించాలని రామాయంపేట విద్యుత్తు శాఖ ఏడీఈ ఆదయ్య, ఏఈ తిరుపతి రెడ్డి తెలిపారు.

## న్యాయం చేయాలని పోతే బోధన్ సీఐ తనకే బెదిరిస్తున్నాడు

- సీఐ తీరును నిరసిస్తూ...
- ఆర్డిఓ కార్యాలయం ముందు ఓ మహిళ తన బాబుతో నిరసన

**బోధన్/జూన్ 19/(జన సంఘర్షణ)**



తన ప్లాట్ విషయంలో న్యాయం చేయాలని తాను బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ తన పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని బోధన్ పట్టణానికి చెందిన జయ ఆర్డిఓ కార్యాలయం ముందు శుక్రవారం తన కుమారుడితో కలిసి నిరసన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి చెందిన ఆస్తులు అడిగితే తనకు బెదిరిస్తున్నారని జయ ఆరోపించారు. ప్లాటు విషయంలో తనకు న్యాయం చేయాలంటూ మూడేళ్లుగా బోధన్ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ సీఐ వెంకట్ నారాయణ పట్టించుకోవడం లేదంటూ జయ ఆరోపించారు. ఈ విషయంలో ఆర్డిఓ తనకు న్యాయం చేయాలంటూ జయ విజ్ఞప్తి చేశారు. లేకపోతే జిల్లా కలెక్టర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తారని జయ హెచ్చరించారు.

## నందిపేట్: అప్పుల బాధతో వ్యాపారి ఆత్మహత్య

**నిజామాబాద్/జూన్ 19/(జన సంఘర్షణ)**



అప్పుల బాధ భరించలేక ఓ వ్యాపారి ఆత్మహత్య కు పాల్పడ్డ ఘటన నందిపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నందిపేట ఎస్ఐ వినయ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉండే ఎర్రం పవన్ కుమార్ (45) హార్డ్వేర్ దుకాణం నడుపుతూ వ్యాపారం సాగిస్తున్నారు. అప్పుల బాధ అధికం కావడంతో ఈనెల 17న లక్కంపల్లి శివారులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ఛీదీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## అశ్వరావుపేటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి

జన సంఘర్షణ 19-6-2026



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఏఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భావి ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ మౌనిక మేడం చేతుల మీదుగా మొక్కలు నాటి పేషంట్లకి బ్రెడ్స్ పంచిపెట్టడం జరిగింది. రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవ రాజు, రాయల పోలయ్య అబ్బాస్, రామ్ సాయి కొల్ల కొండ సత్యవరపు బాలగంగాధర్ పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 19(జనసంఘర్షణ):



చర్ల మండలంలో లోక్సభ ప్రతిపక్ష నేత ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు. కేక్ కట్ చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రంకి బాబ్జి, బండారు రామకృష్ణ, చీమకుర్తి భద్రం, మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా రాహుల్ గాంధీ నిలిచారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవిస్తూ బావి భారత ప్రధాన మంత్రిగా వారు సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంకి బాబ్జి, బండారు రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం,జవ్వాది రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, చర్ల మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణా లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగా, మేడిచర్ల వీరకుమార్, సుందరి సురేష్, నేదురి సత్యనారాయణ, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి,అలవాల బాలు, ఆవుల శ్రీనివాసరావు, గూడాపాటి రామకృష్ణ, ఆవుల బాబురావు, పటేల్ వెంకటేశ్వర్లు, దోమల రవికాంత్, కోట రత్నాజీ, విస్సా నాగభూషణం, పరిటాల సంతోష్, లక్ష్మణరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటగిరి ఆలయాల్లో చోరీ చేసిన నిందితుడి రిమాండ్




కోటగిరి/జూన్ 19/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప, సాయిబాబా ఆలయాల్లో ఈనెల 17న అర్ధరాత్రి ఆలయంలో రెండు హుండీలను చోరీ చేసిన నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప, సాయిబాబా ఆలయాల్లో ఈనెల 17న అర్ధరాత్రి ఆలయంలో రెండు హుండీలను చోరీ చేసిన నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. కోటగిరి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంప్ లో పోలీసులు శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై రాజు వస్తుండగా పోలీసులు అతడినిఅనుమానించారని తెలిపారు. కాగా రాజు పరిగెత్తడానికి ప్రయత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకొని విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. దీంతో ఇటీవల కోటగిరి శ్రీ అయ్యప్ప సాయిబాబా దేవాలయంలో రెండు హుండీలను తామే చోరీ చేశామని రాజు అంగీకరించాడని ఏసీపీ తెలిపారు. మరో నిందితుడు ఏడుకొండలు ఫరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. బోధన్ మండలం బిల్లాల్ గ్రామానికి చెందిన రాజు, గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన ఏడుకొండలు ఇతను ప్రస్తుతం బీర్కూరు మండలం మల్లాపూర్ నివాసిగా ఉంటున్నాడని వెల్లడించారు. అయితే ఈ ఆలయాల్లోని రెండు హుండీలను చోరీ చేసి, అందులోని రూ.62వేలు తీసుకుని ఇద్దరు సమానంగా తీసుకున్నట్లు రాజు అంగీకరించాడని, ప్రస్తుతం అతడి వద్ద నుండి రూ.21.660, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రాజు, ఏడుకొండలు వీరిద్దరిపై గతంలో బోధన్, డిచ్ పల్లి, కోటగిరిలలో చోరీ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. మరో నిందితుడు ఏడుకొండలు ను కూడా త్వరలో పట్టుకుంటామని ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. అరెస్టు చేసిన రాజును రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఆలయంలో చోరీకి పాల్పడిన నిందితుడిని చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బస్వంతరావు, కానిస్టేబుల్ యాదగిరిని ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు. ఈ సమావేశంలోకోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, టెస్టింగ్ కార్యక్రమం నిర్వహణ

- **మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సౌజన్యంతో శశిర హాస్పిటల్ సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, టెస్టింగ్ కార్యక్రమం**
- **బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి తెలిపారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టింగ్ కార్యక్రమం 21 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సౌజన్యంతో, శశిర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు విచ్చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని రామాయంపేట పట్టణం, మండలంలోని మహిళలందరూసద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. బయట ప్రైవేట్‌గా చేయించుకుంటే ఈ క్యాన్సర్ పరీక్షలకు సుమారు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఖర్చు అవుతుంది. కానీ ఈ కార్యక్రమంలో పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహించబడతాయి. టెస్టుల అనంతరం అవసరమైన వారికి సంబంధిత రిపోర్టులు, డాక్టర్ల సలహాలు, అవసరమైన మందులు కూడా అందించబడతాయి. కావున రామాయంపేట పట్టణంలోని మరియు మండలంలోని మహిళలందరూ ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఎక్కువ మంది పాల్గొనేలా సహకరించాలని బీజేపీ కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, పట్టణ కార్యవర్గ




సభ్యులు, జిల్లా, రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు అందరినీ కోరుతున్నాము.

## దామరంచాలో మరో మాఫియా అక్రమ మొరం దందా జాతర

- **అనుమతులు తీసుకుంది ఏడు ట్రిప్పులు.... 50 ట్రిప్పులు పైగా మొరం తరలింపు**
- **సాయంత్రం వరకు కొనసాగిన మొరం రవాణా**
- **అనుమతులు తీసుకున్న టిప్పర్లకు బదులుగా వేరే టిప్పర్లను వినియోగిస్తున్నారు**
- **చర్య తీసుకుంటాం... రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

బీర్కూర్ /జూన్ 19/(జన సంఘర్షణ)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం దామరంచలో మొరం జాతర కొనసాగుతుంది. రెవిన్యూ కార్యాలయం నుంచి కేవలం 7 టిప్పులకు అనుమతులు తీసుకొని ఏడు వేల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించి, శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి సుమారుగా ఓ 10 టిప్పర్లు పెట్టి అక్రమ మొరం తరలిస్తున్నారు. రెవిన్యూ కార్యాలయం నుంచి తీసుకున్నది ఏడు ట్రిప్పులు అనుమతులు తీసుకున్న నెంబర్ల టిప్పర్‌లో బదులుగా, వేరే నెంబర్ల టిప్పర్లతో మొరం దందా మాఫియా కొనసాగిస్తుంది. మీడియా అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నిస్తే అనుమతులు ఉన్నాయి అని సమాధానం చెబుతున్నారు. శుక్రవారం తీసుకున్న అనుమతి పత్రాలు చూస్తే కేవలం 7 ట్రిప్పులకు రెవిన్యూ కార్యాలయం నుంచి అనుమతులు పొందారు. పొందినవి ఏడు టిప్పర్లు అయితే, మాఫియా మాత్రం రెవెన్యూ కార్యాలయం నుంచి ఏఏ నెంబర్ల టిప్పర్లతో మొరం తీసుకుపోవాలని అనుమతులు తీసుకొని, అలాంటి నెంబర్ గల టిప్పర్లను పక్కనపెట్టి, వేరే నెంబర్లతో ఉన్న టిప్పర్లతో అక్రమ మొరం దందా సాగిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కోరగా తాము కేవలం 7 ట్రిప్పులకు మాత్రమే అనుమతులు ఇచ్చామని తాము చూపిన నెంబర్ టిప్పర్ల లోనే మొరం తరలించకపోవాలని అనుమతులు ఇచ్చామని, కానీ ఆ వ్యక్తి తాను ఇచ్చిన నెంబర్లకు, ఆయన తరలిస్తున్న టిప్పర్ల నెంబర్లకు చాలా తేడా


GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE TAHSILDAR & EXECUTIVE MAGISTRATE
Proc. No:C/564/2025
ORDER:
LOCATION OF EXCAVATION:
DETAILS OF VEHICLES TO BE USED FOR EXCAVATION AND TRANSPORTATION:
Cont...Page



కనిపిస్తుందని ఆయన వెల్లడించారు. తమని కూడా మోసం చేస్తున్నాడని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ పర్యావరణాన్ని కాపాడ్డానికి అందరూ కంకణ బద్దులు కావాలని పిలుపునిస్తే ఉన్న పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు కొంతమంది మాఫియా. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న వాళ్ల చట్టానికి తూట్లు పొడుస్తున్న మాఫియా పై కొరడా విధించాలంటూ గ్రామాల ప్రజల నుంచి విజ్ఞప్తులు వెల్లాడవుతున్నాయి.

## జుక్కల్ నియోజకవర్గానికి మరో కొత్త ఆర్టీసీ బస్సు సర్వీస్!









జుక్కల్/జూన్ 19/(జన సంఘర్షణ)

ఈరోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక చొరవతో జుక్కల్ మండలం సావర్‌గావ్ గ్రామంలో కొత్త బస్సు సర్వీస్ ప్రారంభమైంది. బాన్సువాడ డిపోకు చెందిన ఈ బస్సు కండెబలూర్ - సావర్‌గావ్ - విఠల్‌వాడి మీదుగా కంగ్టి వరకు ప్రయాణికులకు సేవలు అందించనుంది. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులకు సులువైన రవాణా సౌకర్యం. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ అందించడమే లక్ష్యమన్న ఎమ్మెల్యే. చిరకాల కోరికను నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు

బాన్సువాడ/జూన్ 19/(జన సంఘర్షణ)

బాన్సువాడ పట్టణంలో ఇటీవల పెరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలపై కఠిన చర్యలు చేపట్టిన పోలీసులు గురువారం ఇద్దరు దొంగలను అరెస్టు చేశారు. పట్టణ సీఐ తుల శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం, బాన్సువాడ మండలం పోచారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సాయికుమార్ (20), నసురుల్లాబాద్ మండలం కామెట్పల్లి గ్రామానికి చెందిన ఏనుగు నరసయ్య (19)లు ఈ దొంగతనాలకు పాల్పడ్డారు. వీరిద్దరూ వేర్వేరు వాటర్ ప్లాంట్లలో కార్మికులుగా పనిచేస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఇటీవల కాలంలో బాన్సువాడ పట్టణం పరిసర ప్రాంతాల్లో చోటుచేసుకున్న వాహనాల దొంగతనాలపై పోలీసులు దృష్టి సారించారు. సీఐ తుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడం ద్వారా అనుమానితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో గురువారం ఉదయం బీర్కూర్ చౌరస్తా ఈక్రమంలో గురువారం ఉదయం బీర్కూర్ చౌరస్తా వద్ద ఎస్సై నవీన్ చంద్ర ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే వారు తప్పించుకునేందుకు యత్నించగా, పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ జరపగా, ఇటీవల రెండు ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి టీఎస్ 16 ఈసీ 7090, టీఎస్ 16 ఈ హెచ్ 8724 నంబర్ల వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై నవీన్ చంద్ర, హెడ్



కానిస్టేబుల్ సాయికుమార్, కానిస్టేబుళ్లు పాండురంగ, పృథ్వీరాజ్, సుదర్శన్ రావులను సీఐ తుల శ్రీధర్ అభినందించారు. పట్టణంలో నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం పహారా కాస్తూ, నిఘా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నారని సీఐ తెలిపారు. ప్రజలు తమ వాహనాలను భద్రంగా నిల్వచేసి, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఎడ్యుకేషనల్ కిట్ల పంపిణీ..

- గవర్నర్ శివప్రసాద్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు సంపూర్ణ కిట్ల పంపిణీ
- భారీ ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు
- రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలకు అభివృద్ధికి శ్రీకారం

హైదరాబాద్/జూన్ 19/(జన సంఘర్షణ)

ఇటీవల కొన్ని బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు కిట్ల పంపిణీ చేస్తామని ప్రకటించారు. ప్రకటించిన విధంగా శుక్రవారం ఎల్బీ స్టేడియం లో రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్ల పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు. గురుకుల విద్యార్థులకు 22, పాఠశాల విద్యార్థులకు ఏడు వస్తువులతో కిట్ల పంపిణీ చేశారు. సర్కార్ పాఠశాలను సంక్షేమ గురుకుల విద్యార్థులకు కిట్ల పంపిణీ సీఎం అందజేశారు. వసతి విద్యార్థులకు 10 వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. కస్తూర్బా విద్యాలయ వసంతి గృహ విద్యార్థినులకు కిట్ల పంపిణీ ఎడ్యుకేషనల్ కిట్ల పంపిణీ





అందజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులకు ఎడ్యుకేషనల్ హిట్లర్ అందజేశారు. రూ, 14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎష్బి స్టేడియంలో బాలబాలికలకు క్రీడా శిక్షణ కార్యక్రమాలు చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. బాల బాలికలకు క్రీడా శిక్షణ 35వ వివిధ అకాడమీలు ప్రారంభం చేసిన సీఎం. గవర్నర్తో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వీకారం చుట్టారు. రూ, 50.73 కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. మినీ స్టేడియం నిర్మాణం క్రీడా మౌలిక సౌకర్యాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.35.65 కూర్చో జిల్లాలో మినీ స్టేడియంలో నిర్మాణాలు క్రీడా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడించారు. పాఠశాలలో, కళాశాలలో మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని దీనికి విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యంగ్ ఇండియా ఎడ్యుకేషనల్ కిట్ట పంపిణి కి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# త్రవ్వేస్తున్నారు.... అమ్మేస్తున్నారు

- బాన్సువాడ నియోజకవర్గంలో మొరం మాఫియా దందా
- అధికారం అడ్డం పెట్టుకొని

కామారెడ్డి బ్యూరో /జూన్ 19/(జన సంఘర్షణ)

పల్లెలకు ప్రకృతి అందాలు తెచ్చిపెట్టే కొండలు ప్రస్తుతం మాఫియా చేతుల పడి పిండి అవుతున్నాయి. ఒకవైపు మొరం దందా, ఇంకొక వైపు మట్టి దందా, ఇసుక దందా సాగిస్తూ లక్షలు గడిస్తున్నారు ఈ మాఫియా. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా మొరం దందా సాగుతుంది. పచ్చని కొండల్ని కనిపించకుండా మాయం చేస్తున్నారు. మాయం చేస్తున్నారు ఈ మాఫియా కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో దామరంచ శివార్లో గురువారం ఒక్కరోజు కోసం మట్టి తవ్వకాల కోసం రవాణా కోసం అనుమతులు తీసుకున్నాం వ్యక్తులు గత వారం రోజులుగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మొరం దందా కొనసాగుతుంటే సంబంధిత శాఖ అధికారులు అలాంటిదేమీ లేదు మేము ఎవరికీ అనుమతి ఇవ్వలేదు అని చెప్పుకోవస్తూ మాఫియాకు మాత్రం మొరం తరలించుకోండి అంటూ అనుమతులు ఇస్తున్నారు. కొంతమంది అధికారులు ముడుపులు అందుకొని. గురువారం మన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని వెల్లడించారు. మరి బాన్సువాడ, జూకల్, బోధన్, ఎల్లారెడ్డి, గాంధారి, లింగంపేట్, రెంజల్, సాలు రా, నవీపేట్, ఎడపల్లి, నిజామాబాద్, మాచారెడ్డి, బిక్కనూర్, కామారెడ్డి ప్రాంతాల్లో విచ్చలవిడిగా మొరం దందా పగలు రాత్రి అనే తేడా లేకుండా కొనసాగడంతో పదేళ్ల క్రితం పచ్చని కొండలతో కలకలలాడిన గ్రామాలు ప్రస్తుతం గుట్టలు మాయమైపోయి కలహీనంగా మారిపోయాయి కానీ కొంతమంది మాత్రం లక్షాధికారులయ్యారు. ఎలాంటి





పెట్టుబడి లేకుండా సులువుగా ఈ అక్రమ దందా లో పడి కొంతమంది దర్జాగా మొరం తవ్వకాలు సాగిస్తున్నారు. దామరంచలో కొనసాగుతున్న అక్రమ మొరం దంద గురించి స్థానిక రెవెన్య ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా, దామరంచలో మొరం తీసుకువెళ్లడానికి గురువారం ఒక్కరోజే స్థానిక తాసిల్దార్ అనుమతులు ఇచ్చారని చెప్పుకోవచ్చారు. కానీ శు క్రవారం కూడా తెల్లవారుజాము నుంచి మొరం త్రవ్వకాలు జరుపుతూ అక్రమంగా రవాణా సాగిస్తున్నారు మాఫియా. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి లక్షల రూపాయలు వెచ్చించి పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడితే, కొంతమంది పర్యావరణాన్ని, ప్రకృతిని నాశనం పట్టిస్తున్నారు వారి ఆస్తులు పెరగడానికి. సంబంధిత శాఖ అధికారులు సైతం వారి మామూలు వారికి ముట్టితే చాలు ఏమైనా చేసుకోండి తమకేం సంబంధం లేదు అన్న విషయంగా అధికారులు పనిచేస్తున్నారు. పాలకుల జోలికి వస్తే పాలకుల అనుచరులే మాఫియా. తమ అనుచరులు ఏ అక్రమ దందాలు చేసిన వారి గురించి పట్టించుకునే పాలకుడు కనిపించడం లేదు. ఎందుకంటే తమ అనుచరులు ఆర్థికంగా బాగుంటే రానున్న ఎన్నికల్లో తమకు మద్దతుగా డబ్బులు ఖర్చు పెడతారని ఆశతో కొంతమంది పాలకులు అనుచరులకు ప్రత్యక్షంగా సహకరించడంతో ముఖ్యంగా బాన్సువాడ, జూకల్, బోధన్, ఎల్లారెడ్డి, గాంధారి, నిజామాబాద్ మల్కాపూర్, ప్రాంతాల్లో గుట్టలన్నీ మాయమైపోతున్నాయి. ఇక రుద్రూర్ పెద్ద చెరువులో నెల రోజులుగా మట్టి, మొరం త్రవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. పొలాల్లో మట్టి వేసుకుంటామని అనుమతులు తీసుకొని ఎక్కడ కూడా పొలాల్లో మట్టి వేయకుండా వెంచర్లు, తమ ఖాళీ స్థలాల్లో ఎత్తు పెంచుకోవడానికి పెద్ద ఎత్తున మొరం, మట్టిని వాడుకుంటున్నారు. ఒక్కొక్క టిప్పర్ కు 5000 నుంచి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. బీర్కూర్ మండలంలో కిష్టాపూర్, చించొల్లి, దామరంచ, బీర్కూర్ ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం అక్రమంగా త్రవ్వకాలు జరుపుతూ రవాణా సాగిస్తున్నారు. ఇలా అయితే పర్యావరణానికి ముప్పు వాటిల్లదా... అధికారులారా ఒక్కసారి కళ్ళు తెరిచి చూడండి నీ కళ్ళ ముందే ప్రకృతిని పర్యవరణాన్ని కొల్లగొడుతుంటే మీరు కళ్ళు మూసుకున్నారా? లేక మాఫియా ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పర్యావరణాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారా? ఇప్పటికైనా స్పందించండి ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్న వారిపై శాఖ పరిరమైన చర్యలు తీసుకోండి అంటూ రైతులు, గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


# యోగాతో ఆరోగ్యం – ధ్యానంతో మనశ్శాంతి”


- జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- కరోనా, ఇతర వైరస్‌ల కాలంలో శ్రీరామరక్ష: డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ యోగ థెరపీ సాధన
- మనశ్శాంతికి ధ్యానం.. శారీరక దృఢత్వానికి యోగా: డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పిలుపు

ఇల్లందు జూన్ 19 (జన సంఘర్షణ)

ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడి, శారీరక రుగ్మతలు సర్వసాధారణంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో “యోగాతో ఆరోగ్యం - ధ్యానంతో మనశ్శాంతి” అనే నినాదం ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో ఆవశ్యకమైనదిగా మారింది. రాబోయే జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో ఆరోగ్యంపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో, ప్రజల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ప్రముఖ యోగా నిపుణులు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ప్రత్యేక యోగ థెరపీ సాధన అభ్యాసాన్ని నిర్వహిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మానవ శరీరంలో వ్యాధి నిరోధక సామర్థ్యాన్ని పెంచడానికి యోగా ఒక అద్భుతమైన ఔషధమని ఆయన స్పష్టం చేస్తున్నారు. డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తన సుదీర్ఘ అనుభవంతో రూపొందించిన యోగ థెరపీ ద్వారా ఎందరికో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తున్నారు. శ్వాసక్రియపై నియంత్రణ, నిర్దిష్ట ఆసనాల సాధన ద్వారా







అంతర్గత అవయవాల పనితీరు మెరుగవుతుందని ఆయన చెబుతున్నారు.

### యోగా మరియు ధ్యానం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు

రోగ నిరోధక శక్తి పెరుగుదల, క్రమం తప్పకుండా యోగా, ప్రాణాయామం చేయడం వల్ల శరీరంలో తెల్ల రక్తకణాలు వృద్ధి చెంది, వ్యాధులతో పోరాడే నిరోధక శక్తి అద్భుతంగా పెరుగుతుంది. ధ్యానం చేయడం వల్ల మెదడు కణాలు ఉత్తేజితమై, మానసిక ఒత్తిడి, ఆందోళన మరియు డిప్రెషన్ వంటి సమస్యలు దూరం అవుతాయి. మనశ్శాంతి చేకూరుతుంది.

### గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది

యోగాసనాలు రక్త ప్రసరణను క్రమబద్ధీకరిస్తాయి. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉండి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

### శారీరక ధృడత్వం, వశ్యత

వివిధ రకాల ఆసనాల సాధన వల్ల శరీర కండరాలు, కీళ్లు బలపడతాయి. శరీరం సులువుగా వంగే గుణాన్ని సంతరించుకుంటుంది.

### శ్వాసకోశ వ్యవస్థ బలోపేతం

ప్రాణాయామం వంటి శ్వాసక్రియల ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఆస్తమా, సైనస్ వంటి శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ నేతృత్వంలో జరుగుతున్న ఈ యోగ థెరపీ సాధనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజువారీ జీవితంలో కనీసం అరగంట సమయం యోగాకు కేటాయించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పొందవచ్చు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 19(జనసంఘర్షణ):



చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళికృష్ణ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత, దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంక రాజు, ఆవుల పుల్లారావు, కాపుల నాగరాజు ,మేడబత్తిన మనోహర్, కుంజా చంటి, మేడబత్తిన వాసు ,బ్రహ్మానంద రెడ్డి, పొగాకు సత్తిబాబు, వర్ష సూరిబాబు, సిని గిరి సుధాకర్, కర్రీ సంతోష్ రావు, కాయం శ్రీనివాస్ రావు, గొంది లీల ప్రసాద్, హర్షిక వీరభద్రం, రవికుమార్, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ముద్దగోని యాదయ్య గౌడ్ పార్థివ దేహానికి నివాళి

హైదరాబాద్/జూన్ 19/(జన సంఘర్షణ)



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్ తండ్రి ముద్దగోని యాదయ్య గౌడ్ పార్థివ దేహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గానివాళులర్పించారు. యాదయ్య గౌడ్ సాయంత్రం పరమాపదించిన విషయం తెలుసుకున్న మధుయాష్కి వనస్థలిపురం వైదేహీనగర్ లోని వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నలతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తదితరులు కూడా నివాళులర్పించారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో..

హైదరాబాద్/జూన్ 19/(జన సంఘర్షణ)






గాంధీ భవన్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నాము. అలాగే రక్తదాన శిబిరం, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను. రాహుల్ గాంధీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆయన ప్రజాసేవా దృక్పథానికి నిజమైన నివాళి. యువతకు ఉపాధి, సమాజానికి సేవ, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న పోరాటం మాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీ డా. రేఖ బోయలపల్లి, ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్మహిళా కాంగ్రెస్ పేర్కొన్నారు.

# మాక్లూర్‌లో ఆలయాలతో అట్టహాసంగా నాలుగో వార్షికోత్సవ వేడుకలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గణేష్ బిగాల, మహేష్ బిగాల
- భక్తులకు అన్నప్రసాద వితరణ

మాక్లూర్, జూన్ 19 ( జన సంఘర్షణ )





నిజామాబాద్ జిల్లా మాక్లూర్‌లోని శ్రీ విఠలేశ్వర-రుక్మిణి దేవస్థానం, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ వీర హనుమాన్ స్వామి ఆలయాల నాలుగో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల పాల్గొన్నారు.

బిగాల సోదరుల ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ఆలయాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో బిగాల సోదరులు నిరంతరం కృషి చేస్తున్నారని భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత చేప రొయ్యపిల్లల కొనుగోలుకు ప్రతి మత్స్యసొసైటీ ఖాతాలో నగదు జమచేయాలి

- రాష్ట్రంలో పెండింగ్ ఉన్న 986 మంది ఎక్స్ గ్రేషియో, ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలి
- లెల్లెల బాలకృష్ణ మత్స్య కారులు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

మంచిర్యాల జిల్లా, మంచిర్యాల పట్టణం, జూన్ 19(జనసంఘర్షణ):

తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా సమావేశం జునగరి రాజకుమార్ అధ్యక్షతన మంచిర్యాలలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2026,27 సం.రము ఉచిత చేప రొయ్యపిల్లల కొనుగొలుకు ప్రతి మత్స్యసొసైటీ ఖాతాలో నగదు జమచేయాలని, గత 12 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 986 ఎక్స్ గ్రేషియో కేసులకు వెంటనే నగదు కేటాయించి ఆ కుటుంబాలను ఆదుకొవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్.అవినాష్, జిల్లా కలెక్టర్కి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మత్స్య వృత్తి జీవనాధారంగా నేటికీ 10 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో 33 జిల్లాల్లో 6200 మత్స్య సొసైటీలో సుమారు 5 లక్షల మంది సభ్యులుగా నమోదయి ఉన్నారు. ఇప్పటికీ సొసైటీలలో సభ్యత్వం లేకుండా మరొక ఐదు లక్షల మంది మత్స్యవృత్తిలో ఉన్నారు. మత్స్య సంపద ఉత్పత్తికి రాష్ట్రంలో కావాల్సినన్ని జల వనరులు పుష్కలంగా ఉన్నాయి, కానీ రాష్ట్ర మత్స్యశాఖ వద్ద సరైన ప్రణాళిక లేకపోవడం, ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో చాలా చిన్న చూపు చూడడం, పాలకులు మత్స్యశాఖ రాష్ట్ర ఉన్నత అధికారులు మత్స్యకార సంఘాలను మత్స్యకార సొసైటీలను మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకపోవడం వలన తగినంత అభివృద్ధి సాధించడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడుదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు వారి ప్రయోజనాలను కాపాడుతున్నారు, మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదు. 2026,27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ఉచిత చేప పిల్లలకు కూడా బడ్జెట్లో నిధులు కేటాయించకుండా తీవ్రమైన అన్యాయం చేశారు. దేశానికి, రాష్ట్రానికి ప్రతి ఏడాది వేలకోట్ల విదేశీ మరక ద్రవ్యం ఆదాయంగా మత్స్యకారులు సంపాదించి పెడుతున్నారు, కోట్లాదిమంది ప్రజలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారు. తాము మాత్రం అర్ధాకలితో పేదరికంతో మగ్గిపోతున్నారు. సూరేళ్ల ఆయుష్య దిన దిన గండం లాగా ప్రాణాంతకమైన మత్స్యవృత్తిలో మత్స్యకారులు ప్రతిరోజు ఏదో ఒక మూలన చనిపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో టీవీ రేడియోలో ప్రకటనలకే ఫలితమైన పాలకులు మత్స్యకారుల జీవిత భద్రతకు సరైన గ్యారెంటీ




ఇవ్వడం లేదు. గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయి, ఆ కుటుంబాలు ఎక్స్రేషియో రాకుండా ఉండి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. టీఎం కే ఏం కే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ.. మంచిర్యాల గుడి పేట వద్ద 150 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కొర్రమీను ప్రాజెక్టు ఇలాంటి అవినీతి అవకాశం లేకుండా జిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇందులో ఉపాధి అవకాశాలు నమ్నుర్ గుడిపేట మత్స్యకారులకే ఇవ్వాలని టీఎం కే ఏం కే ఎస్ జిల్లా కమిటీ ప్రభుత్వానికి వినతి పత్రం ద్వారా డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టీఏం కే ఏం కే ఎస్ జిల్లా అధ్యక్షులు మంచర్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి, బోడంకి చందు జిల్లా కమిటీ సభ్యులు, బోగిరి రాజకుమార్, కంకణాల మల్లయ్య, ఎర్రయ్య, సౌతకారి సురేష్, కంపల చంద్రయ్య, పెద్దపెల్లి మధునయ్య, గగ్గురి రాజన్న, ఇందారంపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో నెంబర్ ప్లేట్ లేకపోతే నో ఛాన్స్

- వాహనదారులకు దగ్గరుండి ప్లేట్లు వేయించిన ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి
- రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు: నెంబర్ ప్లేట్లు లేని బైకర్లకు కౌన్సిలింగ్, పెండింగ్ చలానాలు వసూలు చేసిన ఎస్ఐ తిరుపతి

భద్రాచలం జూన్ 19 (జన సంఘర్షణ)

భద్రాచలం పుణ్యక్షేత్రంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్లపై తిరుగుతున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. పట్టణంలో గత కొన్ని రోజులుగా నెంబర్ ప్లేట్లు లేకుండా ఇష్టారాజ్యంగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న వారిని అదుపు చేయడానికి ట్రాఫిక్ యంత్రాంగం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపైకి వచ్చిన ద్విచక్ర వాహనదారులను ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి గారు స్వయంగా పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారందరినీ ఒకచోటకు చేర్చి ఆయన ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, ఏదైనా నేరం జరిగినప్పుడు దొంగిలించబడిన వాహనాలను గుర్తించడంలో ఎదురయ్యే ఇబ్బందులను ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేయడమే కాకుండా, ఎస్ఐ తిరుపతి మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా పట్టుబడిన ద్విచక్ర వాహనదారులందరితో, ఆయన స్వయంగా దగ్గరుండి అక్కడికక్కడే నెంబర్ ప్లేట్లను ఫిక్స్ చేయించారు. చట్టాన్ని గౌరవించి ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు స్పష్టంగా కనిపించేలా నెంబర్ ప్లేట్లను అమర్చాలని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇదే తనిఖీల్లో భాగంగా వాహనాల రికార్డులను పరిశీలించగా, చాలా కాలంగా ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తూ భారీగా చలానాలు పెండింగ్‌లో పెట్టిన వాహనదారులు వెలుగుచూశారు. చలానాలు కట్టకుండానే నగరంలో తిరుగుతున్న అటువంటి వాహనదారులందరితో పెండింగ్ చలానా సొమ్మును అక్కడికక్కడే ఆన్‌లైన్ ద్వారా



కట్టించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఇకపై ఎవరైనా నెంబర్ ప్లేట్లు లేకుండా, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని, భారీ జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# అనాథ పిల్లల మధ్య "గురువు" పుట్టినరోజు వేడుకలు

- ఘనంగా నిర్వహించిన పూర్వ విద్యార్థులు

మహబూబాబాద్ జూన్ 19 (జన సంఘర్షణ)

గురువు స్థానం ఎప్పటికీ అమూల్యమైనది. హైస్కూలు స్థాయిలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుపై గల భక్తి శ్రద్ధలను చాటుకుంటూ పూర్వ విద్యార్థులు చేసిన ఒక మంచి ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ, తమకు ఇంగ్లీష్ బోధించిన గురువు జన్మదిన వేడుకలను అనాథ పిల్లల సమక్షంలో నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం రాత్రి మానుకోటలోని దైవకృప అనాథ పిల్లల ఆశ్రమంలో ఈ అరుదైన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1978-79 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందించిన తాడూరు భాస్కరాచారి గారు 91వ వసంతంలోకి అడుగుపెట్టారు. చిన్నతనంలో తమను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దిన గురువు గారి సేవలను, ఆయన అందించిన జ్ఞానాన్ని గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు, సార్ పుట్టినరోజు వేడుకలను అనాథాశ్రమంలోని పిల్లల నడుమ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆశ్రమ అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్లు, చాక్లెట్లు, పండ్లు అందించి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. దాదాపు ఐదు దశాబ్దాల క్రితం తాము నేర్చుకున్న చదువుకు, ఆ రోజుల్లో తమ సార్ చూపించిన మార్గానికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమం చేపట్టామని విద్యార్థులు భావోద్వేగంతో వెల్లడించారు. ఈ సందర్భంగా అప్పటి పూర్వ విద్యార్థులు పరకాల రవీందర్ రెడ్డి, మైస శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమకు ఆంగ్ల తరగతులు బోధించి దాదాపు 47 సంవత్సరాలు గడిచినప్పటికీ, గురువుపై ఉన్న గౌరవం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ప్రతి విద్యార్థికి తమ గురువుల పట్ల జీవితాంతం ప్రత్యేక గౌరవ మర్యాదలు ఉంటాయని, అలాగే గురువులకు కూడా తమ విద్యార్థుల పట్ల ఎనలేని ప్రేమ, అభిమానం ఉంటాయని పేర్కొన్నారు. ఆ పవిత్రమైన బంధమే ఈరోజు 91 ఏళ్ల వయసులో ఉన్న తమ ప్రియతమ గురువు భాస్కరాచారి



పుట్టిన రోజును తోటి మిత్రులందరితో కలిసి జరుపుకునేలా చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. తమ సారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా జీవించాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. గురుభక్తిని చాటిన ఈ మధురమైన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాలె నాగేశ్వరరావు, పరకాల ఉపేందర్ రెడ్డి, వంగ మల్లిఖార్జున్, రామసహాయం వెంకట్ రెడ్డి, జూలకంటి ప్రభాకర్, పసునూరి విజయ్ కుమార్, కాలసాని బుచ్చిరెడ్డి, గీసగాని శ్రీనివాస్, వెన్ను భద్రినారాయణ, వాడపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాల్వంచకు గర్వకారణం - అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన దీతిక శ్రీ

పాల్వంచ జూన్ 19 (జన సంఘర్షణ)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థిని దీతిక శ్రీ అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది (2026) ఘనంగా నిర్వహించనున్న ప్రతిష్టాత్మక "2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్" పోటీలకు ఆమె అధికారికంగా ఎంపికైంది. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకోవడంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రముఖ మాస్టర్ కోనే సూరిబాబు పర్యవేక్షణలో దీతిక శ్రీ సుదీర్ఘకాలంగా కఠోర సాధన చేస్తోంది. నిరంతర శ్రమ, అంకితభావంతో మార్షల్ ఆర్ట్స్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచిన ఆమె, త్వరలోనే ప్రతిష్టాత్మక "వండర్ కిడ్ అవార్డు"ను కూడా అందుకోబోతున్నట్లు ధీమా వ్యక్తం చేసింది. తన కుమార్తె అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల తండ్రి శ్రీనివాస్, తల్లి సుమలత అమితానందం వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. దీతిక శ్రీ సాధించిన ఈ అరుదైన విజయాన్ని పురస్కరించుకొని ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కె. చంద్రశేఖర్, సీఐ కిరణ్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో దీతిక అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో మరింత ఎత్తుకు ఎదగడం ద్వారా పాల్వంచ పట్టణానికి, భద్రాద్రి జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు ఈ సందర్భంగా కోరారు. అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ.. దీతిక శ్రీ ఎంతో క్రమశిక్షణ, పట్టుదల కలిగిన విద్యార్థిని అని కొనియాడారు. ఎంతటి కఠినమైన టెక్నిక్స్‌నైనా సులువుగా నేర్చుకుంటూ నిత్యం అభ్యాసం చేస్తుందని, భవిష్యత్తులో ఆమె జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మరెన్నో స్వర్ణ పతకాలు సాధించే పూర్తి సామర్థ్యం కలిగి ఉందని ఆయన ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.


## పోలీస్ స్టేషన్‌నే ఓ వికలాంగుడిపై ఓ యువకుడు వాటర్ బాటిల్‌తో దాడి...

- తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు
- పోలీసులపై దాడికి ప్రయత్నించిన అన్నదమ్ములు
- పాత కక్షలతో ఈ ఘటన

రుద్రూర్/జూన్ 19/(జన సంఘర్షణ)



పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని ఓ వికలాంగుడుపై ముగ్గురు అన్నదమ్ములు పోలీస్ స్టేషన్ నే దాడికి పాల్పడ్డ ఘటన నిజామాబాద్ జిల్లా రుద్రూర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు వెళ్తే రుద్రూర్ గ్రామానికి చెందిన సంతోష్ అనే వికలాంగుడు తన తల్లితో, చెల్లితో కలిసి అన్నయ్య కూతురు పెళ్లికి వెళ్లి వస్తుండగా, అక్బర్ నగర్ వద్ద ధాబాలో మద్యం సేవించి పాత కక్షలు ను దృష్టిలో పెట్టుకొని సంతోష్ కుటుంబం పై దాడి చేయడానికి వినోద్, రాకేష్, యోగి ,సంతోష్ ఆటోను అక్బర్ నుంచి వెంటాడారు. రుద్రూర్ తెలంగాణ బ్యాంకు వద్ద రాగానే ముగ్గురు యువకులు సంతోష్ నడిపిస్తున్న ఆటోపై రాళ్లతో దాడులకు దిగారు. గమనించిన సంతోష్ వెంటనే పోలీస్ స్టేషన్కు ఆటోలు తీసుకువెళ్లారు. పోలీసుల రక్షణలో ఉన్న సంతోష్ కు ఒక చెయ్యి లేదు అయినప్పటికీ తన పొట్ట తిప్పల కోసం ఆటో నడిపించుకుంటూ కుటుంబాన్ని నడుపుతున్నారు. ఒక ఒక చెయ్యిలేని సంతోష్ అనే వికలాంగులపై పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని పోలీస్ స్టేషన్ ఆవరణలోనే సంతోష్ పై వినోద్ దాడికి దిగారు. ఏఎస్ఐ వద్దనున్న స్టీల్ వాటర్ బాటిల్ సంతోష్ తలపై వినోద్ బలంగా కొట్టడంతో సంతోష్ తల పగిలి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో సంతోష్ తల్లికి సైతం గాయాలయ్యాయి. ఎప్పటియో పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని సంతోష్ కుటుంబానికి దాడి చేయడానికి ఈ ముగ్గురు అన్నదమ్ములు కొన్ని రోజులుగా ఎదురు చూస్తున్నట్లు బాధితులు ఆరోపించారు. పోలీస్ స్టేషన్లోనే ఒక వికలాంగుడి పై దాడి చేయడమే కాకుండా, అసభ్య పదజాలంతో తిట్టుతూ వారిపై దాడికి పాల్పడ్డారు. ఏఎస్ఐ అడ్డుకున్నప్పటికీ ఆమెపై కూడా దాడికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్లో గుండె గిరి, రౌడీగా మారి వినోద్, తన కుమారుడుపై దాడికి పాల్పడ్డారని వినోద్ తల్లి వీణ రోధిస్తూ వెల్లడించారు. తమపై హత్యాయత్నానికి పాల్పడ్డ వినోద్, యోగేష్, రాకేష్ లపై కేసు నమోదు చేయాలంటూ బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మనోజ్ వెల్లడించారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వర్ని/జూన్ 19/( జన సంఘర్షణ)



వర్నిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయ కులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ డా.కూనీపూర్ రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వెలగపూడి గోపాల్, డిసీసీ డెలిగేట్ గంగా ప్రసాద్, అబ్దుల్ బారి, కిసాన్ కే కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ శనిగరం కిషన్, నేమాని బుజ్జి, కలాల్ గిరి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నేమాని రఘు, కరీం, కళ్యాణ్, సాయుబాబా, సత్తిబాబు, నాగేశ్వరరావు, సుబ్బారావు, అన్వర్, సాల్మాన్ పాల్గొన్నారు.

## రాజకీయాల కుట్రలకు పాల్పడుతున్నా బీజేపీ పార్టీ

- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు
- హ్యాపీ ఉద్దీన్ మండిపాటు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జన సంఘర్షణ)
దేశంలో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజుద్దీన్ మండిపడ్డారు. అధికారం కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మెదక్ పట్టణములోని గుల్షన్ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రవితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు చోరీ నుంచి సీటు చోరీ వరకు బీజేపీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా అధికారాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. తెలంగాణలో ఇలాంటి రాజకీయ కుట్రలు విజయవంతం కావని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలే ప్రధాన బలమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుడికి సీఐ మద్దతు

- తన భూమిని ఆక్రమించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని నమ్మించి రూ.2 లక్షలు లంచం తీసుకున్న ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు
- సీఐపై చర్యలు తీసుకోవాలని
- డీజీపీకి ఫిర్యాదు చేసిన బాధితుడు బొంపెల్లి సుధీర్ రావు




ధర్మసాగర్ మండలం/జూన్ 19/(జన సంఘర్షణ)
ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల నర్సింగరావుపల్లి రోడ్డులోని తన భార్య కృష్ణప్రియ పేరుతో 2013లో రెండెకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయగా.. మనుగూరు కనకయ్య అనే వ్యక్తి ఇతడి భూమిని అక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తుండడంతో న్యాయం చేయాలని కోరుతూ రిజిస్ట్రేషన్, పట్టాపాస్బుక్ ఆధారాలతో ధర్మసాగర్ పోలీసు స్టేషన్లో రెండు నెలల క్రితం ఫిర్యాదు చేసిన సుధీర్ రావు అయితే న్యాయం చేస్తానని చెప్పి గత ఏప్రిల్ 23న మధ్యవర్తి రిటైర్డు ఏసీపీ ద్వారా హనుమకొండలోని ఇంటి వద్ద రూ. లక్ష లంచం తీసుకున్న శ్రీధర్ రావు. మే 5న సీఐ తనకు ఫోన్ చేసి హనుమకొండ ఏకశిలాపార్క్ వద్ద పెద్దపెండ్యాల సర్పంచ్ నాగరాజు ఉన్నాడు, అతడికి రూ. లక్ష ఇవ్వమని చెప్పగా డబ్బులు ఇచ్చానని తెలిపిన బాధితుడు సుధీర్ రావు . సీఐ రూ.2 లక్షలు లంచం తీసుకొని న్యాయం చేయకుండా తన భూమిని అక్రమించుకున్న వ్యక్తికి అనుకూలంగా వ్యవహరిస్తూ నేను చెప్పిన వారికి ఎకరం భూ కబ్జా అయిందని బాధితులు పేర్కొన్నారు.

## రెవెన్యూ అధికారిని గల్లా పట్టి ఈడ్చుకెళ్ళిన మహిళా

అబ్దుల్లాపూర్మెట్/జూన్ 19/(జనసంఘర్షణ)




ఆర్ డివో ఆదేశాల మేరకు ఓ భూమి స్వాధీనం చేసుకోవడానికి వెళ్లిన రెవెన్యూ అధికారిపై మహిళా విరుచుక పడింది గల్లా పట్టుకొని ఈడ్చుకెళ్లింది. పోలీసులు సకాలం లో రంగంలోకి దిగి మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆదిభట్ల సమీపంలోని తుర్కయంజాల్ పరిధిలోని సర్వే నంబర్ 338లో 1810 గజాల భూమిపై కొంత కాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై ఆదిబట్ల పోలీసుల నివేదిక, సీఐ విజ్ఞప్తిని పరిశీలించిన ఆర్డీవో సంబంధిత భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్కుమార్, జీపీవో హన్మంతును ఉన్నతాధికారులు అక్కడికి పంపించారు.

## భవానిపేటలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

భవానిపేట/జూన్ 19/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం భవానిపేట గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో జూన్ 19న శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 28 మంది విద్యార్థులు విద్యనభ్యసించారని, కాగా ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 15 మంది కొత్త విద్యార్థులు చేరడం ఆనందదాయకమని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు కార్తీక్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, యువకులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి వల్లనే పాఠశాల అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి బలోపేతం చేయాలని నాగయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను పేర్కొన్నారు.

# 21న మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమరభేరి

- అసలైన ఉద్యమకారులకు న్యాయం జరిగే వేళ: 21న జరిగే సమావేశానికి తరలిరావాలని శంతన్ రామరాజు పిలుపు
- మానుకోట వేదికగా ఉద్యమకారుల ఆత్మీయ కలయిక: ప్రభుత్వ విధివిధానాలు వివరిస్తామన్న శంతన్ రామరాజు
- నాటి పోరాట యోధులంతా ఏకం కావాలి: అమరవీరుల స్థూపం సాక్షిగా జేఏసీ పూర్వ కన్వీనర్ శంతన్ రామరాజు పిలుపు

మహబూబాబాద్ జూన్ 19 (జన సంఘర్షణ)
తెలంగాణ మలిదశ పోరాటంలో అన్ని వర్గాలను ఏకం చేసి, స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మానుకోట గడ్డ మరో చారిత్రాత్మక ఉద్యమకారుల కలయికకు వేదిక కాబోతోంది. ఈ నెల 21వ తేదీ (ఆదివారం) మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి కల్యాణ మండపంలో నిర్వహించనున్న 'తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశాన్ని' విజయవంతం చేయాలని పూర్వ తెలంగాణ జెఏసి మానుకోట మండల కన్వీనర్ శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ, అమరవీరుల ఆశయ సాధన దిశగా ఈ సమావేశం సాగనుందని ఆయన పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం నాడు జేఏసీ పూర్వ కోకన్వీనర్ కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన ఒక సమన్వయ సమావేశం జరిగింది. ఆదివారం నాటి బహిరంగ సభ ఏర్పాట్లు, ఉద్యమకారుల సమీకరణపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. నాటి పోరాటంలో అగ్రభాగాన నిలిచిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను దిగ్విజయం చేయాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా మానుకోట పూర్వ జేఏసీ కన్వీనర్ శంతన్ రామరాజు ఒక సీనియర్ నూతన పంథాలో మాట్లాడుతూ.. ఎందరో విద్యార్థులు, మేధావుల ప్రాణ త్యాగాలు, బలిదానాల పునాదులపైనే నేడు తెలంగాణ రాష్ట్రం నిర్మితమైందని భావోద్వేగంగా గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి ఇన్నేళ్లు గడుస్తున్నా, నాడు లాఠీ దెబ్బలు తిని, జైలు జీవితం గడిపిన అసలైన ఉద్యమకారులకు గత పాలకుల హయాంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం నాడు పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తుండడం పట్ల శంతన్ రామరాజు హర్షం వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామమని ఆయన కొనియాడారు.

ఇందులో భాగంగానే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఉద్యమకారుల గుర్తింపు కమిటీ' సభ్యులు, ప్రముఖ నాయకులు అయిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ గారలు ఆదివారం నాటి మానుకోట ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు శంతన్ రామరాజు అధికారికంగా వెల్లడించారు. ఉద్యమ నేతలే నేడు కమిటీ సభ్యులుగా రావడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న లబ్ధిదారులకు పూర్తి న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం జరిగే ఈ వేదిక ద్వారా నాటి తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడి నుండి వినతులు, సూచనలు మరియు సలహాలను కమిటీ సేకరించనుందని వివరించారు. నిజమైన ఉద్యమకారులను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వ నిబంధనలు, విధివిధానాలను కూడా ఈ సభలో క్షుణ్ణంగా వివరించడం జరుగుతుందన్నారు. కాబట్టి, లబ్ధిదారులు మరియు నాటి జేఏసీ నాయకులు ఎవరూ ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, ఈ నెల 21వ తేదీన



(ఆదివారం) ఉదయం జరిగే సమావేశానికి మానుకోట నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఉద్యమకారులంతా కదిలి రావాలని శంతన్ రామరాజు ప్రత్యేకంగా అభ్యర్థించారు. అణగారిన ఉద్యమకారుల గొంతుకను ప్రభుత్వానికి వినిపించడానికి ఇది ఒక గొప్ప వేదిక కాబోతోందని స్పష్టం చేశారు. అమరవీరుల స్థూపం వద్ద జరిగిన ఈ సన్నాహక కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు కంబాలపల్లి సత్యనారాయణ, కరాటే ఖాజా, ముడారి బుచ్చయ్య, గౌస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఆదివారం నాటి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను కూడా ఈ సందర్భంగా నాయకులు విడుదల చేశారు.

# రాజకీయ పబ్బం కోసమే వారసత్వ ఉద్యోగాల సభలు

- ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలపై బీఎంఎస్ నాయకుడు మాధవ నాయక్ ధ్వజం
- కార్మికుల ముసుగులో వచ్చే కుట్రదారులను తరిమికొట్టండి: సింగరేణి ప్రగతి బీఎంఎస్‌తోనే సాధ్యం
- వెంటనే 12వ వేతన ఒప్పంద 'జేబీసీసీఐ' కమిటీని ఏర్పాటు చేయాలి: కొత్తగూడెం బీఎంఎస్ సమావేశంలో డిమాండ్



కొత్తగూడెం జూన్ 19 (జన సంఘర్షణ)
సింగరేణి సంస్థను, కార్మికుల ప్రయోజనాలను గతంలో దారుణంగా దెబ్బతీసిన శక్తులే ఇప్పుడు మళ్లీ కొత్త వేషాలు వేసుకుని కార్మికులను మభ్యపెట్టేందుకు వస్తున్నాయని, వారి పట్ల కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ పిలుపునిచ్చింది. కొత్తగూడెంలోని బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాల ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎ. వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ ముఖ్య వక్తగా పాల్గొని గత పాలకుల, అనుబంధ సంఘాల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో సింగరేణి నియామకాల్లో అవకతవకలకు పాల్పడినవారు, తాడిచెర్ల బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా ప్రైవేటుపరం చేసినవారే నేడు కార్మిక హితైషులమని చెప్పుకోవడం ఆశ్చర్యకరమన్నారు. కోయగూడెం, జేవీఆర్ ఓసీపీలను సింగరేణికి దక్కకుండా చేసి తమ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉన్న ఆర్థిక ప్రయోజన వర్గాలకు వేలం ద్వారా అప్పగించేలా వ్యవహరించినవారే నేడు జెండాలు మార్చి అమాయకపు మాటలతో కార్మికులను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా వ్యవహరించిన నాయకురాలే నేడు మరో కార్మిక సంఘంతో చేతులు కలిపి కార్మికులను వంచించేందుకు వస్తున్నారని పి. మాధవ నాయక్ విమర్శించారు. ఒకవైపు బీఆర్ఎస్ రాజకీయ పార్టీ సింగరేణిలో మళ్లీ పట్టు సాధించేందుకు బొగ్గు ఉత్పత్తి లెక్కల్లో జరిగిన చిన్నపాటి పొరపాట్లను పెద్ద కుంభకోణాలుగా చిత్రీకరిస్తూ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. సింగరేణికి ట్రాన్స్‌కో, జన్కో సంస్థల నుంచి రావాల్సిన సుమారు రూ. 53 వేల కోట్ల బకాయిల సమస్య తీవ్రమవడానికి కారణమైన వీరంతా కార్మిక సంఘాల ముసుగులో తిరుగుతూ సంస్థను మళ్లీ సంక్షోభంలోకి నెట్టేందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, గత గుర్తింపు సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని బీఎంఎస్ నాయకులు దుయ్యబట్టారు. ముఖ్యంగా మెడికల్ బోర్డుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు రావాల్సిన ఉద్యోగాల విషయంలో సంవత్సరాల తరబడి జాప్యం చేస్తూ కార్మిక కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని విమర్శించారు. ఈ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే వారసత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియను రాజకీయ ప్రచార సభలుగా మార్చి, సంస్థ సొమ్ము లక్షలాది రూపాయలు వృధా చేస్తూ సింగరేణిపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా సంస్థ ప్రయోజనాలను కాపాడాలని, అనవసర ఖర్చులను నివారించాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది. ప్రస్తుతం సింగరేణి కార్మికులకు అత్యంత ఆవశ్యకమైన "12వ వేతన ఒప్పందం" కోసం జేబీసీసీఐ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, దీనికోసం దేశవ్యాప్తంగా పోరాడుతున్న ఏకైక శ్రేయోభిలాషి భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మాత్రమేనని స్పష్టం చేశారు. కార్మికుల్లో బీఎంఎస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే కొందరు వేషాలు మార్చుకుని వస్తున్నారని, కార్మికులు తమ కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, పరిశ్రమ ప్రగతిని కాంక్షించే బీఎంఎస్‌కు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కీలక సమావేశంలో బీఎంఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షులు బి. రాంంంగ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీవీ కృష్ణారెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఏరియా కార్యదర్శి కాసర్ల మోహన్ పాల్గొన్నారు. వీరితో పాటు యూనియన్ ప్రముఖ నాయకులు ఎం. శ్రీనివాస్, అశోక్, బాలకృష్ణ, నరేష్, ఉదయ్, చంద్రశేఖర్, భీమా, వడ్డీకాసు, ఆత్రేయ, సుధాకర్, రాజేష్, సంగం చందర్, రాజమౌళి, నాగేశ్వరరావు, శేఖర్, రాకేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రాబోయే రోజుల్లో కార్మిక హక్కుల సాధనకై పోరాటాలను ఉధృతం చేయాలని తీర్మానించారు.

## 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగ నిర్వహణ




పోతంగల్ /జూన్ 19/(జన సంఘర్షణ)
ఈరోజు పోతంగల్ గ్రామంలో ప్రజల్ని ఉద్దేశించి యోగ యొక్క ప్రాముఖ్యత ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగా సాధన ఇది మానవాళి శారీరక మానసిక శ్రేయస్సుకు ఎంతగానో దోహదపడుతుందని పోతంగల్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ యోగ యొక్క ఆసనాలు ద్వారా ధ్యానం ద్వారా మనిషికి ఉపయోగాలు యోగ ఇన్స్ట్రక్టర్ సతీష్ గౌడ్ తెలియజేయడం జరిగింది. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పిలుపు మేరకు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకోవడానికి జూన్ 21 పోతంగల్ యోగ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నము ఈ వేడుకలో ప్రజలు యోగ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ప్రతి ఒక్కరికి ఆహ్వానిస్తున్నాము ఈ కార్యక్రమంలో యోగ ఇన్స్పెక్టర్ డి సతీష్ గౌడ్, జ్యోతి మరియు ఆశ వర్కర్లు శారద, సునీత, రేష్మ, లింగామని, అనిత పాల్గొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co